


# సూర్యుడు సిగ్గుపడ్డాడు

–వుప్పనూతల నరసింహారెడ్డి

సాహసవీరుడు సొగసరిరూపుడు అర్జునుడు ఇంద్రుని నందనవనంలో విహరిస్తున్నాడు.

అర్జునుని కోసమే అన్నట్లు వెన్నెల నందనవనం నిండా పిండారబోసినట్లుగా పరిచాడు చంద్రుడు.

ఆరడుగుల ఆ అందగాని రూపం అచటనే విహరిస్తున్న ఊర్వశిని అమితంగా ఆకర్షించింది.

ఆ సురలోక సుందరి పొందుకోసం ఎందరో తపస్సు ధార పోసి ధన్యులమని మురసిపోతారు.

ఊర్వశిలాంటి అతిలోకసుందరి కోరి వరించి కోరిక తెలియజేస్తే కాదనే కఠినుడు అసలు రసికుడే కాడు.

అమ్మ కోరికపై అర్ధాంగిని సోదరులతో పంచుకున్న ఆదర్శవంతుడు అర్జునుడు.

దేవ వేశ్య కోరటం తప్పూ కాదు; స్వర్గానికి చేరిన రసికుడు ఆమె కోర్కె తీర్చటం అనుచితమూ కాదు.


''మన్మధరూపా! మదనకేళిలో నన్ను మైమరపించి నా తాపం తీర్చి ధన్యను చేయి'' అంది ఊర్వశి మోహం నిండిన చూపులతో అర్జునుడ్ని సమీపిస్తూ.

ఆమె నోటి నుండి తన పొందుకోరుతూ వచ్చిన మాటలు వినగానే ''హరిహరా!'' అంటూ చెవులు రెండూ మూసుకున్నాడు అర్జునుడు.

''తల్లీ'' అంటూ ఊర్వశిని పిలిచాడు.

''ఇదేమి వింత పిలుపు'' అంది ఊర్వశి ఆశ్చర్యంగా.

''ఇంద్రుని ప్రియురాలు నాకు తల్లి కాదా'' అన్నాడు అర్జునుడు ఎంతో వినయంగా.



''పాండు రాజు నీ తండ్రి. ఇంద్రుడు తండ్రి కావటం అధర్మం కాదా?'' అంది అవహేళనగా ఊర్వశి.

''అది దైవ నిర్ణయం'' అన్నాడు అర్జునుడు. అతని కళ్ళు రోషంతో ఎర్రబడ్డాయి. ముక్కుపుటాలు అదర సాగాయి.

''దేవలోక వేశ్యకు వావి వరస లుండవనే జ్ఞానం కూడా లేని వీరుడివా నీవు'' అంది ఊర్వశి ఈసడింపుగా.

తన మాటలతో రెచ్చగొట్టి వశపరుచుకోవాలని ఊర్వశి విశ్వప్రయత్నం చేయసాగింది.

''అధిక ప్రసంగం ఆపు'' అంటూ అర్జునుడు ఆ చోటు విడిచి వెనక్కి మరలి వెళ్ళిపోసాగాడు.

''రసికత తెలియని మూర్ఖుడా! వలచి వచ్చిన అప్సరను వలదన్న నీవు వీరుడవుకావు; మగతనం లేని భీరుడువి. ఎంత రెచ్చగొట్టినా పౌరుషం లేక వెన్ను చూపి వెనక్కి తిరిగిన నీవు, పేడివై నీకు తగిన రూపుతో సంచరించు'' అంటూ ఊర్వశి శపించింది.

దూరం నుండి చూస్తున్న చంద్రుడు ఊర్వశి నోట ఆ శాపం వినగానే కళ తప్పాడు. వెన్నెల మసకబారింది.

★★★

ఆమె అందం మహారాజును రోజు రోజుకు మత్తులో ముంచెత్తుతూంది.

చిన్నరాణి పొందులో పెద్దరాణులు పూర్తిగా నిర్లక్ష్యం చేయబడ్డారు.

చిన్నరాణి అందగత్తే కాదు. గొప్ప గుణవంతురాలు కూడా.

మహారాజుకు నచ్చచెప్పి తన మందిరం నుండి ఇతర రాణుల మందిరాలకు వెళ్ళేలా వేడుకునేది.

ఐనా కుటిల మనస్కులైన పెద్దరాణులు చిన్న రాణిని చూసి అసూయపడసాగారు.

ఆమె గొప్పగుణం వారు గ్రహించలేకపోయారు.

రాజు వారి మందిరానికి వచ్చినా సుఖపెట్టలేకపోతున్నాడు. ఆయనలోని రసికుడు చిన్న రాణి ముందు మాత్రమే పురివిప్పిన నెమలిలా ఉప్పొంగుతున్నాడు.


రాజులో రోజు రోజుకు అసహనం పెరుగుతూంది. చిన్న

రాణి గర్భం తన సుఖానికి అడ్డుగా నిలిచిందని ఆగ్రహించాడు.

పెద్దరాణులు రాజుకు దుర్బోధ చేయసాగారు. ''చిన్నరాణి నిన్ను ఏదో వంకన అంతఃపురం నుండి పంపి ప్రియునితో కులుకుతూంది. ఆ పాప ఫలితమే ఈ గర్భం'' అని నమ్మించారు.

వారికెవరికీ పిల్లలు లేరు. చిన్నరాణి కొడుకు యువరాజు కావటం వారు సహించలేరు. అందుకే మూర్ఖుడైన రాజును నమ్మించారు.

అర్ధరాత్రి ఆమెను అడవిలో వదిలి వచ్చేలా ఆజ్ఞాపించాడు.




ఆజ్ఞ వెంటనే అమలు చేయబడింది.

ఆమె మంచితనమే ఆమె జీవితాన్ని అడవిపాలు చేసింది.

అడవిలోని క్రూరజంతువులు మనుష్యులలో లేని మానవత మాలోవుందని రుజువు చేశాయి.

ఆమె పవిత్రతకు మేమే సాక్ష్యమన్నట్లుగా చుట్టూ చేరి ఆప్యాయంగా తోకలాడించసాగాయి.

ఉదయం ఆ దృశ్యం చూసిన కోయవాళ్ళు ఆశ్చర్యపోయారు.

డప్పుల చప్పుళ్ళతో వాటిని దూరం చేసి చిన్నరాణిని తమ గూడెం తీసుకువెళ్ళి ఆదరించారు.

కొద్ది రోజుల్లోనే చిన్నరాణి పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది.

రోజులు గడుస్తున్నాయి.

కోయల ఆచారం ప్రకారం రాణి కోయ నాయకుని సొత్తుగా ప్రకటించారు.

వివాహ వేడుకలు మొదలెట్టారు.

రాణి తన కర్మకు వగచి అర్ధరాత్రి కారడవి దాటింది.

దేవునిపై భారం వేసి నడుస్తున్న రాణి చివరకు దుర్గాలయం ముందు సొమ్మసిల్లి పడిపోయింది.

దేవి దర్శనానికి వచ్చిన రాజవేశ్య రంగసాని ఈ సౌందర్యరాశిని చూడగానే ముగ్ధురాలైంది.

పల్లకిలో తన వెంట ఇంటికి చేర్చింది.

జరిగిన సపర్యలకు కనులు తెరిచిన రాణి తాను ఉన్న వాతావరణం చూసి ఆశ్చర్యపడగా ''భయపడకు నేను నీ తల్లిలాంటి దాన్ని'' అంది రంగసాని ఆప్యాయంగా.

సంతాన హీనురాలైన రంగసానికి రాణిని చూడగానే పుత్రికా వాత్సల్యం కలిగింది.

రంగసాని ఆప్యాయతతో రాణి తన హృదయం విప్పి ఆమె ముందు పరిచింది.

రాణి జీవితం తెలుసుకున్న రంగసానికి ఆమెపై వాత్సల్యం రెట్టింపయ్యింది.

''బిడ్డా. పిల్లలు లేని నాకు తోడుగా నిన్ను భగవంతుడు పంపాడు. ఈ రంగసాని ఆస్తి ఇకముందు నీది. నా తదనంతరం నీవు సుఖంగా జీవించే ఏర్పాటు చేస్తాను. నీవు కోల్పోయిన భర్తను బిడ్డను ఇవ్వలేకపోయినా తల్లిలేని లోటును తీరుస్తానమ్మా'' అంటూ రాణిని గుండెలకు హత్తుకుంది రంగసాని.

రోజులు నెలలు సంవత్సరాలుగా మారి కాలం పరుగెడుతూనే వుంది.

కోయగూడెంలో విలువిద్యలు నేర్చిన పదహారు సంవత్సరాల రాకుమారుడు కోయ నాయకుని అనుమతితో విహారయాత్రకు బయలుదేరాడు. ఎన్నో స్థలాలు చూసి చివరకు రాచనగరు చేరుకున్నాడు.

అతని అందమైన రూపం చూసి కన్నెపిల్లలు కలల్లో తేలిపోతే, రసికత తెలిసిన జాణలు పొందుకోసం పరితపించారు.

రాచనగరులో అతను ప్రత్యేకంగా కనపడుతూ ప్రధాన ఆకర్షణ కేంద్రంగా మారాడు.

అప్పటికే వీధులన్నీ యువకులతో కిటకిటలాడుతున్నాయి.

సంతాన హీనుడైన మహారాజు భావి యువరాజు ఎన్నిక పట్టపు ఏనుగుకు వదిలిపెట్టాడు. తొండానికి దండ తగుల్చుకొని గజరాజు ఏ క్షణాననైనా రావచ్చు.

యువకులు అందంగా అలంకరించుకొని అదృష్టం పరీక్షించుకోవటానికి తహతహపడుతున్నారు.

గజరాజు నెమ్మదిగా బయలుదేరింది.

వరసగా నిలబడ్డ యువకులు తమనుదాటి గజరాజు ముందుకు పోగానే తమ దురదృష్టానికి చింతిస్తున్నారు.

రాకుమారుడు అందరితోపాటు నిలబడి ఆసక్తిగా గమనిస్తున్నాడు. గజరాజు తన ముందున్న వారిని కాదని రాకుమారుడు కనిపించగానే అతన్ని చేరి తొండం ఎత్తి మెడలో దండ వేసింది. అంతటితో ఆగక ఆ తొండంతో అతన్ని అమాంతంగా ఎత్తి తన మీద కూర్చోబెట్టుకుంది.

ప్రజలంతా హర్షిస్తూ చప్పట్లు కొట్టారు.

తాను కానలకంపిన చిన్నరాణి సంతానం ఈ యువకుడని, తనకు అసలైన వారసుడని మహారాజు తెలుసుకోలేకపోయాడు.

యువరాజుకు పట్టాభిషేకం చేసి తాను విశ్రాంతి తీసుకోసాగాడు.

రాజుగామారిన రాకుమారుడు దేవాలయంలో అర్చన చేయించి అశ్వారూఢుడై అంతఃపురానికి వెళ్ళిపోసాగాడు.

రంగసాని ఇంటిముందుకు రాగానే అద్భుత సౌందర్యరాశి చిన్న రాణిని ఇంటి ప్రాంగణంలో చూసి ఆశ్చర్యపోయాడు.

ఆ క్షణమే తన ఆంతరంగికుని అడిగి వివరాలు తెలుసుకున్నాడు.

ఆ ఇల్లు రాచవేశ్య రంగసానిదని, ఆ అద్భుత సౌందర్యరాణి ఆమె పెంపుడు కూతురని, రంగసాని ఆమెను వృత్తిలోకి దింపకుండా చాలా పవిత్రంగా వుంచిందని రాజు తెలుసుకున్నాడు.

వయసు పొంగు పరవళ్లు తొక్కే రాజులో మోహం రెట్టింపయ్యింది.

''రాజవేశ్య కూతురుపై మాకు సర్వహక్కులూ వుంటాయి. ఈడు కాస్త ఎక్కువైనా

**A జోక్స్**

**చైనా మనిషి**

''మమ్మీ మన పని మనిషి చైనా నుంచి వచ్చిందా?''

''లేదురా, ఎందుకలా అడిగావ్?''

''నా చైనా బొమ్మను కిందకు వంచితే కళ్లు మూసుకుంటుంది కదా.''

''ఔను''

''మన పనిమనిషిని మొన్న నాన్నగారు పైకెత్తితే కళ్లు మూసుకుంది''

**-గుత్తుల శ్రీనివాసరావు**(దొంతికుర్రు)

**నొప్పి**

''అబ్బా! నెమ్మదిగా పెట్టండి''

''కదలకుండా వుంటే తొందరగా పోతుంది''

''చాన్నాళ్లుగా పెట్టలేదుగా అందుకే టైట్‌గా వుంది''

''అయ్యో! నొప్పిగా వుందండీ మెల్లగా...''

''అబ్బా కదలకు. అయిపోయిందిలే'' అంటూ ప్రేమగా తను తెచ్చిన రవ్వల దుద్దులు భార్య చెవులకు పెట్టాడు భర్త.

**-బి. బాబూరావ్ రత్న**(మల్దకల్)

★★★

జేడుకు మాకు అన్నివిధాల దీటైన సౌందర్యరాశి.

అందుకే కాబోలు రంగసాని కూతురును మా కోసం ఇన్నిరోజులు పవిత్రంగా కాపాడింది'' అనుకున్నాడు గర్వంగా.

రాజు ముందుగా తెలియజేయకుండా కొద్దిపాటి అంతరంగికులు వెంటరాగా, రాత్రి రెండు జాములు గడిచాక రంగసాని ఇంటిలో ప్రవేశించాడు.

రాజును చూసి వచ్చిన ప్రమాదం గ్రహించి రంగసాని నివ్వెరపోయింది.

రాజు ఆమెకు మాట్లాడే అవకాశం ఇవ్వకుండా నేరుగా చిన్నరాణి శయనాగారం వెతుక్కుంటూ వెళ్ళి నిద్రలోవున్న రాణి ముందు నిలిచాడు.

అడుగుల సవ్వడికి మేల్కొన్న రాణి దిగ్గున లేచింది. తన ఎదుట రాచదుస్తుల్లో వున్న పదహారు సంవత్సరాల యువకుడ్ని చూసి ఆశ్చర్యపోయింది.

అతన్ని చూస్తూవుంటే ఆమెలో మాతృప్రేమ పొంగిపొర్లింది. క్షణాల్లో ఆమె పాలిండ్ల నుండి చనుపాలు చిప్పిల్లి రవికనుండి ధారగా కారసాగాయి.

ఎదుట వున్నది తన కడుపుపంట అని గ్రహించింది.

కడుపున పుట్టిన బిడ్డ కాముకుడై తనతో సంగమానికి వచ్చాడనీ గ్రహించింది.

ఆ విఘాతాన్ని తట్టుకోలేకపోయింది.

''కుమారా'' అంటూ రాణి విరుచుకపడింది.

ఆమె ప్రాణాలు అనంతంలో కలిశాయి.

కామంతో కన్నతల్లి దగ్గరికే వచ్చానని గ్రహించాడు రాజు.

''తనంతటి పాపి ఈలోకంలో వుండడు'' అని దుఃఖించ సాగాడు.

రాజు రాణి కుమారుడన్న విషయం రంగసానికి తెలిసిపోయింది.

''దుర్మార్గుడా! నీ పెత్తల్లులు మోసం చేసి నిండు గర్భిణిని అడవి పాలు చేశారు. నీకు జన్మనివ్వటానికి తాను జీవించింది. అట్టి మహా పతివ్రతను పరపురుషుని స్పర్శలేకుండా కాపాడను. కాముకునివై కన్నతల్లినే పొట్టన పెట్టుకున్నావు. నీవురాజుగా ఉండటానికి అర్హుడువి కావు'' అంటూ రంగసాని రాణి శవంపై శిరసునుంచి విలపించసాగింది.

రాజు మౌనంగా రంగసాని ఇంటి నుండి రాజసౌధం చేరాడు.

శయన మందిరం తలుపులు బిగించుకున్నాయి.

రాజు వజ్రాలు పొదిగిన పిడిబాకును చేతిలోకి తీసుకున్నాడు.

ఉచితానుచితాలు ఆలోచించక తనను కాముకునిగా మార్చిన గుండెల్లోకి బాకును సూటిగా దించాడు.

నిశరాత్రి ఈ సంఘటన జరిగినప్పుడు సాక్షిగా అక్కడనే వున్న వాయుదేవుడు నోట మాట రాక ఓ క్షణం స్తంభించిపోయాడు.

★★★

రామానాయుడు స్టూడియో ఫస్టు ఫ్లోర్‌లో చాలా హడావిడిగా ఉంది.

శాంతిశ్రీ కథానాయికగా, ప్రేమ జంటను కొత్తహీరో హీరోయిన్ను పెట్టి రచయిత మోహన్‌రావు మొదటిసారి దర్శకత్వం వహిస్తున్నాడు.

శాంతిశ్రీ నాయికగా అతని కథలు ప్రేక్షకులను బాగా ఆకర్షించి ఎన్నో చిత్రాలు విజయవంతమైనాయి.

ఈ చిత్రం కూడా ఏరియా వారిగా అమ్మి మొదటనే లాభాలు పొందాడు.

శాంతిశ్రీకి ముప్పయి అయిదు సంవత్సరాల వయస్సు. పదిహేను సంవత్సరాల పైగా సినీ నాయికగా రాణిస్తూంది.

ఇంకా వివాహం కాలేదు.

ఆమె అభిమానులకు ఆమె కన్నెపిల్ల. వారి కలలరాణి.

ఆమె జీవితంలో ఎన్నో చేదు అనుభవాలు.

తల్లిపెట్టిన పేరు రమ. తల్లిది వేశ్యావృత్తి.

పసివయసులోనే పడక సుఖం ఎందరో మగాళ్ళతో. పదహారు నిండక ముందే పండంటి కొడుక్కు జన్మనిచ్చింది.

తల్లి ప్రోత్సాహంతో నెలల కొడుకును అనాథ ఆశ్రమం ముంగిట అర్ధరాత్రి వదిలి వచ్చింది.

తల్లితో మద్రాసు మకాం మార్చింది.

సినిమా వేషాలు వెతుక్కుంటూ కొన్ని చేతుల్లో నలిగాక అవకాశాలు రాసాగాయి.

అద్భుతమైన నటి కావటాన అందివచ్చిన అవకాశం సద్వినియోగం చేసుకుంటూ నేడు 'తిరుగులేని నటి' అన్న బిరుదును స్వంతం చేసుకుంది.

ఈ సినిమాలో టీనేజ్ హీరో విజయ్ శాంతిశ్రీకి తమ్ముడుగా నటిస్తున్నాడు.

పసితనం వీడని పాలబుగ్గలతో, పసిడిరంగుతో, పరువపు కండరాల తళుకులతో విజయ్ శాంతిశ్రీని అమితంగా ఆకర్షించాడు.

శాంతిశ్రీలో కామపుకోరికలు పరవళ్ళు తొక్కాయి.

అతనిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ నటనలో మెళకువలు నేర్పించసాగింది.

శాంతిశ్రీ ''విజయ్! నీలో గొప్ప నటుడున్నాడు. ఆ నటుడు మేల్కొనాలంటే నీకు కొంత అనుభవం కావాలి. రోజు షూటింగు కాగానే నాతోరా. నేను నటించిన గొప్ప పాత్రల అనుభవం నీకు నేర్పుతాను'' అంది.

పక్కనేవున్న అసిస్టెంట్ డైరెక్టర్ సురేందర్ ''విజయ్! శాంతిశ్రీగారు మహానటి. వారితో వెళ్లు. అన్నీ నేర్పుతారు'' అన్నాడు అదోలా నవ్వుతూ.

''అన్నీ'' అన్న శ్లేష గ్రహించిన శాంతిశ్రీ తీవ్రచూపుల బారిన పడకుండా సురేందర్ అక్కడినుండి తప్పుకున్నాడు.

శాంతిశ్రీ విజయ్‌కు ఎన్నో నేర్పింది. కొత్తసుఖాలను ఎన్నో నేర్చుకుంది.

శాంతిశ్రీకి విజయ్‌ను వదలాలంటే మనసొప్పటం లేదు.

శాశ్వతంగా తనవాడిని చేసుకోవాలనిపిస్తూంది. శాంతిశ్రీ మత్తులో పూర్తిగా మునిగిపోయిన విజయ్ వయసులో ఎంతో పెద్దైన శాంతిశ్రీకి భర్త కావటానికి సంతోషంగా ఒప్పుకున్నాడు.

త్వరలోనే వివాహ వేడుక జరుపుకోవాలని ఇరువురూ నిర్ణయించుకున్నారు.

అతన్ని చూస్తూవుంటే ఆమెలో మాతృప్రేమ పొంగిపొర్లింది. క్షణాల్లో ఆమె పాలిండ్ల నుండి చనుపాలు చిప్పిల్లి రవికనుండి ధారగా కారసాగాయి.ఎదుట వున్నది తన కడుపుపంట అని గ్రహించింది.

ఏనాడూ శాంతిశ్రీకి ''విజయ్ ఈడువాడైన కొడుకు అనాథ ఆశ్రమంలో పెరిగాడు. ఇప్పుడెట్లావున్నాడో'' అన్న ఆలోచన రాలేదు.

శాంతిశ్రీ తన భవనం బాల్కనీలో బ్రష్ చేసుకుంటూంది.

ఇంకా తెలవారలేదు. భవనంలోనే ఆవుకోసం ఓ షెడ్డువేశారు. ఆవుపాలు శాంతిశ్రీకి ఎంతో ఇష్టం. ఆవు షెడ్డులో లైట్ వెలుగుతూంది. అందులో ఆవు, రెండు సంవత్సరాల కోడె, చిన్న లేగవున్నాయి.

శాంతిశ్రీ షెడ్డులోకి ఆసక్తిగా చూడసాగింది.

చిన్న లేగ పాలకై తల్లి పొదుగును కుమ్ముతూంది.

కోడెదూడ తల్లి వెనక చేరింది. రెండు కాళ్ళు లేపి తల్లితో రమించటానికి ప్రయత్నించసాగింది.

ఆవు ఇదేమి పట్టించుకోవటం లేదు. నిర్వికారంగా తన ముందున్న గడ్డి తినటంలో నిమగ్నమైంది.

ఈ దృశ్యం ఎంతో వింతగా కనిపించింది శాంతిశ్రీకి. బ్రష్ చేసుకుంటూ ఆసక్తిగా దృష్టిని అటే నిలిపింది.

అప్పుడే ఉదయించిన సూర్యుడు ఇదంతా గమనించాడు.

ఆనాడు కన్నెకుంతికి గర్భం చేసిన సూర్యుడు సహితం శాంతిశ్రీని చూసి సిగ్గుతో మబ్బు చాటుకు తప్పుకున్నాడు.

తప్పుకునే ముందు ఈ విధంగా అనుకున్నాడు.

''ఆనాడు నేను కుంతితో సమాగమించింది మనుధర్మం. ఆవుకోడె సమాగమం పశుధర్మం. కాని శాంతిశ్రీ స్వంత కొడుకుతో నేడు చేసే కామకలాపాలు కలియుగ పాపానికి పరాకాష్ట''

★